# సరస ప్రయోజనం

అడల్ట్స్ ఓన్లీ కథ!

హృదయానికి ె న్నెలలో తడవాలని... శరీరం వెచ్చటి స్పర్శ కావాల ి... ఉబలాటం. మెం రాత్రి 10 గంటలు. సరిగ్గా గంట తరువాత వచ్చే ఫోన్ కాల్ కోసం ఎదురు చూస్తున్నాడు శ్రీకాంత్! ఆలోచనలు రేపి, నిద్రను దూరం చేసి, శరీరం వేడెక్కించే ఆ ఫోన్ కాల్ కోసం!

మరోసారి వాల్ క్లాక్ ్ పు చూశాడు. సెంటర్ సెకండ్ మరీ ి స్సగా మత్తుగా కదులుతున్నట్ల ిపించింది.

''ఛ... ఈ టైం..'' ె కన్లు నిమి షాల్లా, నిముషాలు గంటల దొర్లు తుంటే నిరుత్సాహంగా మ నసులో అనుకొన్నాడు.

ఈ కాల్ కోసం ఎదురు చ ాసేందుకు రెండు నెలల నుండి ప్రతిరోజ ఎదురు చూస్తున్నాడు. తన స్నేహితుల తో ఈపాటికి క్లబ్‌లో లోకాన్ని మరిచి పేకాట లో పరవశిస్తూండేవాడు. ఓడినా గెలిచినా ఆటలో అద్భు తమైన ఆనందాన్ని పొందే వాడు శ్రీకాంత్. ఈ ఫోన్ కో ం తన పేక ప్రపంచాన్ని వది ి నిరీక్షణ. మనసులో ఏదో కో ల్పోయినట్లు బాధగా ఉంది.

మరోసారి టైం చూసుకు న్నాడు 10.45 నిముషాలు చూపుతుంది. క్షణం ఓ యు ంలా గడుస్తుంటే కారిడార్‌లో నుండి లోనికి... లోనుండి కా ిడార్‌లోకి తిరిగి విసుగుతో బెడ్ పై వాలి మెత్తటి తలగడను గుం డెలపై ఉంచుకొన్నాడు. సరిగ్గా ఓ నెల ముందుకు వెళ్ళాయి ఆ లోచనలు.

★ ★ ★

''హలో'' రింగవుతున్న ర ిసీవర్ ఎత్తి అన్నాడు శ్రీకాంత్.

''శ్రీకాంత్ గారాండీ?'' సు కుమా రంగా ఉంది స్త్రీగొంతు.

**రోషన్ ముగల్**

''ఎస్! చెప్పండి''.

''మీ ఆవిడ లేదు కదూ? గొంతులో ఏదో ఉల్లాసం.

''లేరండీ... మీరెవరూ?''

''నేనా..?! నేనెవరో మీకు తెలియదూ?'' కవ్వింపుగా ఉంది మాటల ఆ లయ.

''మాలతిగారా..?''

''ఏ.. మాలతి.. అబ్బా యిగారికి మాలతి అనే ఫ్రెండ్ కూడా ఉందన్న మాట'' మాటలో కొద్ది ఆశ్చర్యం.

''అబ్బే! మా ఆవిడ ఫ్రెండ్ మాలతి.. అనీ''

''నేను.. మీ ఆవిడగారి కోసం కాదుగా..''

కొద్దిసేపు ఆలోచించాడు శ్రీకాంత్! తనకు ఇంత కలుపుగోలుగా, చనువుగా మాట్లాడే వారు... అందులో స్త్రీలు ఎవరు న్నారు?!

''హలో!''

''ఆ.. చెప్పండి''

''ఆలోచిస్తు న్నారా?!''

''ఆ.. లేదు.. లేదు. చెప్పండి!''

''అబ్బాయి గారు... రెప్పకొ ట్టకుండా చూస్తారే...



ఆమాత్రం గుర్తు..ప..ట్ట .లే..రా!'' చక్కటి స్వరం ఏదో ఓ..రకంగా మాటల్లో మైకం, నవ్వినప్పు ు అదోలా చిలిపితనం.

ఏం చెప్పాలో అర్థం కాలే ు శ్రీకాంత్‌కు.

''సరే..రేపు సరిగ్గా ఇదే ( ంకు ఫోన్ చేస్తా..''

ఫోన్ కట్ అయ్యింది.

బ్లూమూన్ రెస్టారెంట్‌ల స్నేహితులు ఇవ్వబోతున్న పార్టీని పూర్తిగా మర్చిపోయాడు. కార్డ్‌లెస్ ఫో చేతిలో అలాగే పట్టుకొని ఆలోచిస్తున్నాడు శ్రీకాంత్. వాయిస్..ఎప్పుడు విన్నదిలా లేదు.

క్లియర్ వాయిస్ మధ్యల మత్తుగా... మాటలు.

'నేను తినేసేలా చూశాన )దే కొంపదీసి ఆఫీసులో స్టెనో విజయ కాదు కదా..?!'

నో..నో..విజయ చాలా ( సెంట్. మనం చూసినా తను తల వంచుకొని వెళ్తుంద నో!

కొంపదీసి ఉదయం వెళ్లే ుప్పుడు, సాయంత్రం వచ్చే టప్పుడు ఏదో ఒక సాకుతో, వపవరకు వచ్చి నవ్వి పళ్ళికి లించే ఎదురింటి పంకజాక్షి : దు కదా?

నో... ఆమెకు అంత సీనూ లేదు. వాళ్ళకు ఫోనూ లేదు.



క్లర్క్ శ్రీలతనా..? శ్రీలతకు ఓసారి హోటల్‌కు ఆఫర్ చేస్తే సీరియస్ అయిపోయింది. మాట్లాడ్డమే మానేసింది.

ఆలోచిస్తూంటే... తెలియకుండానే నిద్రపట్టేసింది శ్రీకాంత్‌కు.

★★★

మర్నాడు...

సరిగ్గా రాత్రి 10.30 గంటలకు మ్రోగింది ఫోన్.

ఆ కాల్ కోసం ఆత్రంగా ఎదురుచూస్తున్న శ్రీకాంత్ చేతిలో ఉన్న కార్డ్‌లెస్ 'టాక్' బటన్ నొక్కి 'హలో' అన్నాడు.

''అబ్బాయిగార్కి రాత్రి నిద్ర పట్టలేదా?''

''ప్లీజ్! మీరెవరో చెప్పండి?'' ప్రాధేయపడ్తున్నట్లు గొంతు.

''నేనడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పండీ?!'' మెత్తటి సరసమైన నవ్వు.

''మీరు..పెద్ద పజిల్ పెట్టి... ఎలా పడ్తుంది?''

''ఆఫీసులో నిద్రపోలే దూ..?''

''మీకెలా తెలుసు?'' ఆశ్చ ర్యంగా అడిగాడు శ్రీకాంత్.

''నాకు మీ గూర్చి ఇంకా చాలా తెలుసులెండి.. 'అన్నీ' తెలుసు..'' వత్తి పలుకుతూ చెప్పింది.

''...అప్పట్లు మీ ఆవిడ గారు పుట్టింటినుండి ఎప్పుడు వస్తారు? సుమారు మూడు నెల్లోతుంది అనుకొం టానూ?'' గోముగా అడిగింది ఊరిస్తున్నట్టు.

ఈ సరసం ... ప్రశ్నల వర్షం..ఏం అర్థం కావట్లేదు శ్రీకాంత్‌కు.

సమాధానం... ఏం చెప్పాలో ఆలోచించే లోపు

''రేపు కలుద్దాం..బాయ్..గుడ్‌నైట్'' అని కట్ అయ్యింది ఫోన్!

ఏదోరకంగా మాట్లాడడమే కాని..ఎవరనే విషయం తేలడం లేదు. తెలుసుకోవాలని ఆత్రుత రోజు రోజుకీ పెరిగిపోతుంది శ్రీకాంత్‌కు.

ఆలోచనలు పలువైపులా పరుగులుతీస్తున్నాయి. ఇంటి విషయాలు ఆఫీసులో ఉండే విజయకు ఎలా తెలుస్తాయి?

రోజులు దొర్లుతున్నాయి. రాత్రి 10 గంటలు అయితే..ఆ ఫోన్ కోసం ఎదురుచూస్తున్నాడు శ్రీకాంత్. మాటల్లో ఉన్న తీయదనం పెరుగుతుంది ఓవైపు, ఎవరో తెలుసుకోవాలనే ఆరాటం మరో వైపు. మాటల్లో ఎంత దూరం వెళ్ళవచ్చో. తేల్చుకోలేక సతమతమౌతున్నాడు శ్రీకాంత్.

ఓసారి అడిగేశాడు. ''మరి నేను మీరెవరో కనుక్కుంటే ఏమిస్తారు?''

''మీకు మంచి విందు ఇస్తాను... అదీ మీ ఇంటికే వచ్చి..''

ఆ మాటతో పొంగిపోయాడు శ్రీకాంత్. ఆఫీసులో అనుమానంగా తోచిన స్త్రీలను చూపులతో మన్మథబాణాలు వేయడం, అవి వెనక్కి వచ్చి తననే గుచ్చుకోవడం జరిగింది.

ఓ రోజు అడిగేశాడు. ''ఇంతకీ మిమ్మల్ని కనుక్కొనేందుకు ఓ 'క్లూ' ఇవ్వండి చాలు. సరిగ్గా ఓ వారానికల్లా..''

మాటలు పూర్తికాకముందే పల్కింది అవతలి ఫోన్ ''నా పేరులోని మొదటి అక్షరం 'ఎస్'... మీరూ...నేనూ చాలాసార్లు మాట్లాడుకున్నాం..''

''మీ ఊరూ..?''

''అబ్బా..ఆశ... అన్నీ చెప్పేస్తే..మీరు మీ గొప్పతనం నిరూపించుకొనేదెలా?'' ఫోన్ కట్ అయ్యింది.

## ఐశ్వర్య దానగుణం

**నగలకి, డ్రెస్సులకి డబ్బు తగలేయడం నాకు ఇష్టం వుండదు. ఆ డబ్బుని పుస్తకాలకి, సంగీతానికి ఖర్చు పెడతాను. మిగిలంది బ్యాంకులో వేస్తాను. దానాలు, చందాలు అంటూ వచ్చేవారిని నేను ఎంకరేజ్ చేయను. సోమరులను ఎంకరేజ్ చేయకూడదని మా అమ్మ చెబుతుంది. పూర్ స్టూడెంట్స్‌కి, ఓల్డేజ్ ఆశ్రమాలకి హెల్ప్ చేయడానికి నేనెప్పుడూ వెనకాడను-అంటుంది ఐశ్వర్యారాయ్.**

**-మానస**

ఎన్ని పనులున్నా, శ్రీకాంత్ 10 ంటలలోపు పూర్తి చేసుకొ.. ఇంటికి చేరుతున్నాడు. 10 నుండి 11 మధ్య మోగుతుందా ఫోన్. ఫోన్ చేస్తున్నంత సేపు ఏదో ఉత్తేజం. మెదడులో ఎవర అన్న సందిగ్ధం గుండెల్లో ఉ త్తం... రకరకాలుగా తీయటి బాధను అనుభవి న్నాడు శ్రీకాంత్!

నిద్రపోయే ముందు - 'ఎస్' ంటే... సంఘవి- కాలేజీలో చదివేప్పుడు ఫ్రెండ్. ఫ్రెండ్‌షిప్ కట్ అయి ' స్సు' కావస్తుంది.

సుమలత- ఆనంద్ ప్రేమలేఖ ను చేర్చబోయి ప్రతిఫలంగా తిన్న చెంపదెబ్బ గుర్తొచ్చి ఓసారి చేత్తో బుగ్గ ముద్దుకొన్నాడు.

శారద- తను ఆమెను, ఆమె తనను ఏరోజూ.. కన్నెత్తి చూ డలేదు.

అప్పుడు గుర్తొచ్చింది అతనికి తన ఆఫీసులో అందరిని ఆక ర్షించే.. ఆ.. పేరు గుర్తుకు రాలేదు శ్రీకాంత్‌కు.

చక్కటి ముఖం, బలిష్టమైన శరీరం... పుష్టిగా ఉండే అంగాంగ నిర్మాణం.

ఆమె ఆఫీసు గదులు చిమ్ముత గా వంగి ఉంటే హిమాలయాలు సైతం కరిగిపోతాయి ఆమెను చూస్తే. స న్నటి నడుము, తొడలకు అంటుకొని ఉండేట్లు ఆ చీర కట్టుడు.

మనిషి నలుపైనా శరీరాంగ సౌ ష్ఠవానికి ఎవడైనా కన్నార్పకుండా చూడాల్సిందే.

మనిషికి ఇంగిత భావనలు అ ం అడ్డుతెరలు ఉండబట్టి నలుగురిలో ఏమౌతామో అన్న 'భయం' మ నిషిని మనుషులుగా బ్రతక స్తుంది.

ఆమె అందాలను తిలకిస్తూ ా సీ చూడకుండా ఉండేట్లు నటిస్తారు జి.ఎం.తో సహా!

ఆమె.... గుర్తుకొచ్చింది శ్రీకాంత్‌కు. ఓ పనిమనిషి ఇలా చేస్తుందా? ఏమో మనసులో అనుకున్నాడు. పేపు మాటల సందర్భంలో తెలుసుకోవాలి అనుకున్నాడు.

ఆమెతో మాట కలిపితే. కొలీగ్స్‌లో తల ఎత్తుకొని తిర్గగలడా..? కళ్ళతో వేయి బాణాలు వేసినా పరవాలేదు. కానీ నోరు విప్పితే! ఇక అంతే!

మరుసటి రోజు ఆ పని పిల్ల రాలేదు కానీ పేరు తెల్సుకొన్నాడు శ్రీకాంత్.

పేరు.. సు.. గు.. ణ!

మొదటి అక్షరం ఎస్!

ఆరోజు రాత్రి కూడా శ్రీకాంత్ ఆలోచనల నిండా సుగుణే! ఫోన్ కోసం ఎదురుచూపులు. కమ్మేసిన మబ్బుల్లలో ఆలోచనలు!

అన్నట్లు! పని పిల్ల సుగుణ ఇంత ఆక్టివ్వా.. మనసులో అనుకొన్నాడు.

ఆలోచనల్లో సుగుణ. తెరలు తెరలుగా... ఆఫీసు చిమ్ముతూ.. బల్ల సర్దేప్పుడు కుర్చీపట్టి జరిపినప్పుడు నరాలు జిల్లుమని.. ఆరోజు! క్రింది పెదవి మునిపంట కొరికి.. విల్లులాంటి పై పెదవి.. రెండు చేతులతో.. టేబుల్ జరుపుతుంటే.. దృఢమైన శరీరం... చక్కటి ముఖ వర్చస్సు.. అర్ధనిమీలిత నేత్రాలు.. సంపెంగ ముక్కు, నున్నటి బుగ్గలు.. బుగ్గలో పడే డింపుల్.. బెల్లం ముక్క లాంటి గడ్డం.. వాటన్నింటిని డామినేట్ చేసే విల్లు ఆకారంలో కనుబొమ్మలు.. మెరిసే చర్మ సౌందర్యం. ఒక్కసారి సుగుణ కళ్ళలో మెదిలింది.

శ్రీకాంత్ రిలాక్స్‌డ్ చైర్‌లో కూర్చొని వెయిట్ చేస్తున్నాడు, ఫోన్ కాల్ కోసం. క్షణం ఓ యుగంలా గడుస్తుంది. బయట చల్లటి గాలి. పడి పడనట్లు వర్షపు తుంపర్లు. ఆకాశ మబ్బుల్లో కనబడని చందమామ అలసిపోయి బల వంతంగా మూతపడ్తున్న కళ్ళను.. తెరచి మరీ మేల్కొనే ప్రయత్నం చేస్తున్నాడు.


రింగైంది ఫోన్!

''హలో! అయ్యాగారూ కనుక్కొన్నారా?''




డా. కంభంపాటి స్వయం ప్రకాష్
ఎం.డి.(ఆయుర్వేద)
సెక్సాలజిస్ట్ & ఇన్‌ఫర్టిలిటీ స్పెషలిస్ట్
(అమెరికాలో ప్రొ.జాన్‌మని వద్ద శిక్షణ పొందారు)
ప్రతి బుధవారం
కేరాఫ్ కల్పాఫార్మా, 41-3-23, కృష్ణలంక, బియ్యం కొట్ల బజార్ సెంటర్ వద్ద, విజయవాడ,
ఫోన్:521761 (ఉద సం 9 నుంచి రాత్రి 9గంటల వరకు)
హైదరాబాద్ క్లినిక్ + ఉత్తరాలు రాయాల్సిన చిరునామా:-
118-అమృతవిల్లే, యశోదాహా స్పటల్ ఎదురుగా, రాజ్‌భవన్ రోడ్,
సోమాజీగూడ, హైదరాబాద్-82 (గురు, శుక్ర, శని, ఆది, సోమ, మంగళ వారాలు)
ఫోన్: 3322884,3328854 సెల్:98490-29947
E-Mail: swayamk @ hd2.vsnl.net.in aducation@hotmail.com
Aద్వకేషన్ పుస్తకం వెల రూ.75/- గవారిలో సంతానలేమి పుస్తకం వెల రూ.27/- విడుదలయ్యాయి. కావల నవారు పై అడ్రసుకి M.O. చెయ్యండి.
డాక్టర్ గారి శీర్షికలు వార్త దిన పత్రిక ఆది రం అనుబంధంలో 'నవీన కామసూత్ర', చిత్రం సినీ వార పత్రికలో 'సృష్టి, సరాగాలులో 'దాం త్య జీవనం'గా వస్తున్నాయి. పాఠకులూ, నలహాలు కావలసినవారు చదువగలరు. హార్మోన్ పరీక్ష, రిజిస్కాన్ పరీక్ష లభించును.






''నీవెవరో కనుక్కొన్నా ని మాట తప్పువుగా?''

''నో..నో..మాట తప్పను...గుర్తుంది మీ ఇం కి వచ్చి మీకు విందు ఏర్పాటు''

''నీవు సుగుణవు కదూ?''

''అయ్యబాబోయ్ భలే కుక్కొన్నారే. మంచి లుక్కే కాదు ంచి ఎక్స్‌పెక్టేషన్ కూడా! ఇప్పుడే రమ్మ టారా?''

''ఆలస్యం ఎందుకూ?''

''సరే... అరగంటలో మీ ఇంటి వద్ద ఉంటా!'' కట్ అయ్యిం ది ఫోన్.

అరగంట తరువాత కాలి గ్ బెల్ మ్రోగడంతో తలుపు తెరిచాడు శ్రీకాంత్. అప్సరస. అప్సర లాంటి సుగుణ: లైట్ రోజ్ కలర్ షిఫాన్ శారీ. అదే రంగు మ్యాచింగ్ బ్లౌజు పల్చటి బ్లౌజ్ నుండి కనబడీ కనబడని మెరిసే అందాలు. రెప్పవాల్చకుండా నవైపే చూస్తున్న అతనితో అడిగింది. ''ఏయ్! లోనికి పిలవరా?'' మత్తుగా ల్లిగా స్వచ్ఛంగా ఉందా స్వరం.

ఒక్క క్షణం! ట్రాన్స్‌నుం బయటకు వచ్చి..''సారీ!...'' ఆమెతో లోనికి నడుస్తూ..ఆమెనే కన ర్పకుండా గమనిస్తున్నాడు.

ఆ సోయగాల సన్నటి న ం చుట్టూ చేయి వేసి దగ్గరగా లాక్కున్నాడు. రెండు వేలికొసలు గడ్డం క్రిం పోనిచ్చి... ముదురు రంగు తేనె పెదాలపై సుకుమారంగా వంగాడు.

చటుక్కున పక్కకు జరి ..దూరమైంది, సుగుణ. ''అన్నట్లు! అబ్బాయిగారు అంత ఖచ్చితంగా న పేరు ఎలా కనుగొన్నట్లు?'' అడిగింది.

''చెప్తా! ముందు నీవు ఇ న మాట నిలబెట్టుకున్నా..'' అంటూ కొంగు పట్టుకున్నాడు. షిఫా చీర 'అందాలు' ఆమెకు ఒప్పజెప్పి తన చేతికి వచ్చింది.

సిగ్గుతో ఎర్రబడ్డ బుగ్గలు, వాలిన కనురెప్పలు, అదురుతున్న అధరాలు.. ప్రాణం వచ్చిన వీనస్ విగ్రహం

మరోసారి సన్నటి నడువ ను చుట్టి దగ్గరై పెదాలను అందుకొని గట్టిగా లోతుల్లో... అమృతాన్ని..జు కోవాలని..

ఎక్కడో గుండె లోతుల్లో మోగుతున్న శబ్దం! ఫోన్ మ్రోగుతున్న శబ్దం!

ఉన్నట్లుండి...కదలబో గాడు, తన గుండెలపై ఉన్న కార్డ్‌లెస్ ప్రక్కన జారింది. అటు చూశాడు. న్ రింగౌతోంది. తను మంచంపై!

టాక్ బటన్ నొక్కి ''హ '!'' అన్నాడు.

''బావా! నేను సతీష్‌ని. క్కకి డెలివరీ అయింది. బాబు! నీవు ఇప్పుడే బయలుదేరి రావాలట అక్క ప్పమంది''

''ఎక్కడున్నారు?''

''శాంతి క్లినిక్‌లో''

''సరే! ఇప్పుడే బయలుదే తున్నా'' ఫోన్ క్రెడిల్ చేశాడు. ఒకవైపు పుత్రోత్సాహం. మరోవైపు ఇంతాకట ని 'కల' అని తెలిసి నిరుత్సాహం. టైం చూసుకొన్నాడు. 11 గంటలు కావస్తుంది.

త్వర త్వరగా డ్రెస్ ఛేంజ్ సుకొని, బయలుదేరబోతుంటే అప్పుడు మ్రోగింది. ఆ ఫోన్!

''హలో! కంగ్రాట్యులేషన్ బాబు పుట్టాడట గదా?!''

''.....'' ఏం మాట్లాడా అర్థం కాలేదు శ్రీకాంత్‌కు.

''అదేమిటండీ... థ్యాంక్స్ అయినా చెప్పరూ'' నవ్వు.

తాత్కాలికమైన మోహం ంచి తెప్పరిల్లి ఓ నిర్ణయానికి వచ్చి ''థ్యాంక్స్ అండ్ సారీ! మరెప్పుడూ ఇల ఫోన్ చేయద్దు'' అని కట్ చేశాడు.

★ ★ ★

హాస్పిటల్‌లో భార్యను పరా బాబును చూసి పరవశిస్తూంటే... ఏకాంతాన్ని డిస్టర్బ్ చేస్తూ వచ్చింది దలు..''హలో! బావగారూ బాగు న్నారా?!..మీరు మీ ఆఫీసు స్టాఫ్... అన్నట్లు ఈమధ్య క్లబ్‌కెళ్ళడం మా రని విన్నానూ?!'' సరసంగా లో వాగింది, సరస్వతి.

''ఎంతైనా మరదలు పిల్లవి కదా? చూశావా రాధా... నేనంటే ఎంత శ్రద్ధో..రాగానే నా బాగోగులు తెలుసుకొంటుంది! అన్నట్లు..నేను క్లబ్‌కు వెళ్ళడం లేదని ఎవరు చెప్పారు?'' ఉత్సాహం, ఆశ్చర్యం కలబోసి అడిగాడు.

''మా ఇంట్లో ఓ తెల్లకాకి ఉంది. దానికున్న అంకెల్లాంటి ఈకలు మీటితే అది మీ ఇంట్లో వున్న నల్లకాకితో కబుర్లాడి చెప్తుంది'' ముందు వున్న పొడవాటి జడను వెనుకకు విసిరి చెప్పింది, సరస్వతి.

శ్రీకాంత్‌కు విషయం అర్థం చేసుకొనేందుకు రెండు నిమిషాలు పట్టింది.

వీరిద్దరి మాటలు వింటూ ముసిముసిగా నవ్వుకొంటుంది రాధ.

శ్రీకాంత్ సరస్వతి చెవి మెలేసి ''అన్నట్లు ఏంటా పని... సరసానికీ ఓ పద్ధతి లేదూ?'' అడిగాడు మరదల్ని.

''అబ్బో! పద్ధతి. తమరు తమ పెళ్ళి రోజే 'సాలీ... ఆదీ ఘర్‌వాలీ' అంటూ మమ్మల్ని, మీ ఫ్రెండ్స్ అందరి ముందూ ఆటపట్టించినప్పుడు, ఆలోచించొద్దా పద్ధతి గూర్చి'' విడిపించుకొని దూరంగా జరుగుతూ ''అన్నట్లు ఆరోజు మీరు చేసిన సరసానికి అందరూ నవ్వుకొన్నారు తప్ప ఎటువంటి లాభం లేదు కదా..? కానీ, నేను చేసిన సరసానికి ఎంతో ప్రయోజనం, సార్థకత చేకూరినాయి.''

''ఏంటది?'' ఆశ్చర్యంగా అడిగాడు.

''అదీ..'' సరస్వతి చెప్పబోతే

నవ్వు ఆపుకొని రాధ కల్పించుకొని చెప్పింది.

''ఏం..లేదండీ! నేను ఇంట్లో లేకుంటే టైం పాస్ అంటూ మీరు క్లబ్‌లు, సెకండ్ షోలకు వెళ్తారని, ఫ్రెండ్స్ మీకు ఎక్కువైపోతారని నేను బాధపడ్తుంటే... ప్రతిరోజూ పది గంటలకల్లా ఇంట్లో ఉండేట్లు చేస్తానని..ఇది, నాతో పందెం కాసింది.''

''అవును బావా! అన్నట్లు రేపోమాపో సైకాలజీలో గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్ తీసుకోబోతున్నాను. మీ మగవారి సైకాలజీ మీద ఓ చిన్న ప్రయోగం చేశా..మీ వీక్‌నెస్ అదేమరి'' కనుబొమ్మలు ఎగరేసి చెప్పి..తిరిగి అంది. ''సరసం అయినా సరదా అయినా ప్రయోజనకరంగా ఉండాలిగా మరీ. కరెక్ట్ కదా అక్కా'' అడిగింది రాధ వైపు తిరిగి సరస్వతి.

మరదలి సరసానికి..అప్పటి టెన్షన్‌లో కూడా తనూ ఎక్కడా తప్పుగా మాట్లాడలేదని ఆనందం ఓవైపు, తనను చూసి చిరునవ్వు చిందించే పుత్రుడ్ని చూసి ఉత్సాహం మరోవైపు! తన ఆలోచనలు...సుగుణ గుర్తొచ్చి మనసులో నవ్వుకొన్నాడు శ్రీకాంత్.

ఆలోచనలకు ఒక్కోసారి తెలివి ఉండదు. అవి ఎటు ఎలా పరుగులు తీస్తాయో వాటికే తెలియదు.

అందుకే మనసుకు పగ్గాలు ఉండాలి. ఆలోచనకు ఇంగితజ్ఞానం కావాలి. నిద్రిస్తున్న పుత్రరత్నాన్ని నుదుటిపై ముద్దుపెట్టుకొన్నాడు నవ్వుతూ.

★